

దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా దేవాలయంలో పంచాంగ శ్రవణాన్ని వినిపిస్తున్న బ్రహ్మశ్రీ దరూరి మురళీధరాచార్యులు, చిత్రంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ గుండ మల్లయ్య తదితరులు



హరిహర మైసమ్మ క్షేత్రంలో ఉగాది సందర్భంగా పంచాంగ పఠనం చేస్తున్న ఆలయ అర్చకులు కాసుల చంద్రశేఖరశర్మ, మంగళగిరి శ్రీనివాసాచార్యులు తదితరులు

వైభవంగా ఉగాది వేడుకలు

ఎల్బీనగర్, ఏప్రిల్ 9: తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన వేడుకలను మంగళవారం ఎల్బీనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని దేవాలయాలకు ఉదయం నుంచే భక్తులు పోటెత్తారు. తెలుగు సంవత్సరాది కావడంతో ప్రత్యేక కార్యక్రమాలతో పాటు పంచాగ శ్రవణాలు ఆలయాల్లో నిర్వహించారు.

దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయంలో..

దిల్‌సుఖ్‌నగర్‌లోని షిర్డీసాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు శ్రీక్రోధి నామ సంవత్సర పంచాగ శ్రవణ కార్యక్రమం బ్రహ్మశ్రీ ధరూరీ మురళీధరాచార్యులు ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం పంచాంగాన్ని భక్తులకు వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ గుండ మల్లయ్య, శ్యాంకుమార్, శ్యామలరావుతో పాటు పలువురు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉగాది వేడుకల్లో.. మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి

ఉగాది పర్వదినం సందర్భంగా మంగళవారం దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా దేవాలయంలో మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్వీ కృష్ణప్రసాద్, మున్సిపల్ కాంగ్రెస్ మాజీ ఫ్లోర్‌లీడర్ బద్దుల వెంకటేశ్ యాదవ్, డివిజన్ పార్టీ అధ్యక్షుడు బద్దుల వేణుగోపాల్ యాదవ్, సత్యనారాయణ, శశిధర్‌రెడ్డి, ఆనంద్, సురేందర్‌రెడ్డి, సునీల్ బాబు, మెల్లం శ్రీనివాస్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పర్‌బస్తీ శ్రీరామమందిరంలో..

మాదన్నపేట, ఏప్రిల్ 9: ఉప్పర్‌బస్తీ శ్రీరామమందిరంలో ఉగాది వేడుకలు ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఉగాది పచ్చడి అందజేశారు. అనంతరం శ్రీ పాండురంగ పంతులు పంచాంగ పఠనం చేశారు. ఈ కార్యక్రమములో శ్రీ రామభక్త సమాజం సభ్యులు సంపత్‌కుమార్, నిరంజన్ యాదవ్, రాంపాల్ యాదవ్, వీరేశ్ యాదవ్, శ్రీనివాస్ పేరిక, ధన్‌రాజ్, ప్రమోద్ యాట, నవీన్, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

పంచాగ శ్రావణం ఆవిష్కరణ..

ఆర్కేపురం, ఏప్రిల్ 9: ఉగాది పండుగ సందర్భంగా మంగళవారం కొత్తపేటలోని అష్టలక్ష్మి దేవాలయ నూతన సంవత్సర క్యాలెండర్, పంచాగం ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో దేవాలయం చీఫ్ గెస్ట్ సుధాకర్ పైప్స్ సీఎండీ నిలా జయదేవ్, చైర్మన్ సోమ సురేశ్, ఫౌండర్ చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి గంప జగన్, కోశాధికారి ఐత అంజయ్య గుప్తా, మాజీ చైర్మన్ సుధాకర్‌గుప్తా, ఆలయ ప్రధాన అర్చకులు మర్రిగంటి రాఘవాచార్యులు, కమిటీ మెంబర్ చిలుక ఉపేందర్‌రెడ్డి, నాగమల్ల శ్రావణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

పంచాంగ పఠనం.. ప్రత్యేక పూజలు..

సైదాబాద్, ఏప్రిల్ 9: శ్రీక్రోధి నామ తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని మలక్‌పేట, యాకుత్‌పురా నియోజకవర్గాల్లోని ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలోని మలక్‌పేట దయానంద్‌నగర్ శ్రీహరిహర మైసమ్మ క్షేత్రంలో స్వామివారికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా ఎస్బీ హెచ్-బీ కాలనీలోని కొండండ రామాలలయం, సైదాబాద్ కాలనీలోని రామాలయం, మలక్‌పేట బి-బ్లాక్‌లోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం, కరణ్‌బాగ్ మల్లికార్జునస్వామి ఆలయాల్లో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీహరిహర మైసమ్మ క్షేత్రంలో ఆలయ అర్చకులు కాసుల చంద్రశేఖరశర్మ, మంగళగిరి శ్రీనివాసాచార్యులు పంచాంగ పఠనం (శ్రవణం) కార్యక్రమాన్ని నిర్వహించగా, ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ రాశి ఫలాలను, జాతక ఫలాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హరిహర క్షేత్రం ఆలయ ట్రస్టీ, ఫౌండర్ సూగూరు రమేశ్, శ్రీకోదండరామాలయం కమిటీ చైర్మన్ రావికంటి శ్రీనివాస్ గుప్తా, ఆలయ కమిటి ప్రతినిధులు, అర్చకులు, స్థానిక కాలనీవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా దేవాలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎస్వీ కృష్ణ ప్రసాద్ తదితరులు



పంచాగ శ్రావణం ఆవిష్కరిస్తున్న చంద్రశేఖర్‌గుప్తా, చిలుక ఉపేందర్‌రెడ్డి



కొత్తగూడలో పంచాంగ పఠనం చేస్తున్న పండితులు

శ్రీరామమందిరంలో పంచాంగ పఠనం..

దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా దేవాలయం వద్ద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్ గుండ మల్లయ్య

దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు

ఎల్బీనగర్, ఏప్రిల్ 9: బాటసారులు, భక్తుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్ గుండ మల్లయ్య అన్నారు. మంగళవారం దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయం వద్ద భక్తుల కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి నిమ్మరసం, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలు దాహార్తితో ఇబ్బందులు పడకుండా చలివేంద్రాలు దోహదపడుతున్నాయని అన్నారు. సాయిబాబా ఆలయంకు వచ్చే భక్తులతో పాటు బాటసారులకు ఉపయోగపడే విధంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో శ్యాంకుమార్, శ్యామలరావు, మార్గ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి ఉత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

టీఎస్ఎస్ఏ సభ్యులతో కలిసి అంబేద్కర్ జయంతి ఉత్సవాల గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

మలక్‌పేట, ఏప్రిల్ 9: తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్స్ అసోసియేషన్ (టీఎస్ఎస్ఏ) ఆధ్వర్యంలో ఈనెల 14న మూసారాంబాగ్ చౌరస్తాలో నిర్వహించనున్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలకు హాజరు కావాలని టీఎస్ఎస్ఏ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేశ్ కుమార్ మంగళవారం రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యను కోరారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్ఏ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేశ్ కుమార్, సభ్యులు ప్రవీణ్‌కుమార్, యశ్వంత్, సతీశ్‌లాల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

లేమూరు గ్రామంలో ప్రదర్శన చేస్తున్న భగవద్గీత భక్త బృందం

కందుకూరు, ఏప్రిల్ 9: చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని భగవద్గీత ప్రబోధకులు శివ తెలిపారు. మండల పరిధిలోని లేమూరు గ్రామంలో భగవద్గీత భక్త బృందం ఆధ్వర్యంలో ఆరోగ్యమే మహాభాగ్యం ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మద్యపానం, ధూమపానం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. చెడు వ్యసనాలకు వ్యతిరేఖంగా పోరాటం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు నరేందర్, జంగయ్య, బాలకృష్ణ, సురేందర్, శ్రీకాంత్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో కాంగ్రెస్‌ను గెలిపించాలి

ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎస్వీ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి

ఎల్బీనగర్, ఏప్రిల్ 9: మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి కోరారు. ఎల్బీనగర్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎస్వీ కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచే కాంగ్రెస్‌కు అత్యధిక మెజార్టీని అందించాలన్నారు. కాంగ్రెస్ నాయకుడు ఎస్వీకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ భారీ మెజార్టీని అందించేందుకు అందరం కలిసికట్టుగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ రమణా రెడ్డి, మాజీ కౌన్సిలర్ మల్లారపు శ్రీనివాస్ రావు, తులసీదాస్, బుల్లెట్‌రాజు, చందు, సునీల్, శ్రీనివాస్, ఆనంద్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

చేరితే ఇంటికి.. జారితే..?

గుంతలమయంగా రాజీవ్ గృహకల్ప నుంచి బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌కు వచ్చే రోడ్డు

బడంగ్‌పేట, ఏప్రిల్ 9: గుంతలు పడ్డ రోడ్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28,25 డివిజన్ల మధ్యన ఉన్న రోడ్డు గుంతలమయంగా మారింది. స్థానికులు పలు మార్లు రోడ్డు బాగుచేయాలని అధికారులను వేడుకున్నా పట్టించుకోవడం లేదంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌కు వంద మీటర్ల దూరంలో ఉన్నా.. స్థానిక కార్పొరేటర్లకు ఫిర్యాదు చేసినా రోడ్డు బాగు చేయడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రధాన రహదారి అయినప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇకనైనా అధికారులు దృష్టి సారించి రాజీవ్ గృహకల్ప నుంచి బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి వచ్చే రోడ్డుకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డు మరమ్మతు చేయాలి

రాజీవ్ గృహకల్ప నుంచి బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌కు వచ్చే రోడ్డు అధ్వానంగా ఉంది. నిత్యం ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారుకు ఫిర్యాదులు చేశాం. ఎవరు పట్టించు కోవడం లేదు. ఓట్ల సమయంలో మాత్రం కాలనీల్లో ప్రత్యక్షమవుతారు. రోడ్ల అధ్వానంగా ఉన్నాయని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించకపోతే ఈ రోడ్డుపై ఆందోళన కార్యక్రమాలు చేపడుతాం.

– విజయ్ కుమార్ రాజీవ్ గృహకల్ప మాజీ అధ్యక్షుడు

పులిమామిడికి మట్టి రోడ్డే దిక్కు

- పులిమామిడి- కొళ్లపడకల్ రోడ్డు ఆధ్వానం
- ఫారెస్టు అధికారులు అడ్డగించడంతో ప్రజలు అవస్థలు
- ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు వసతి కల్పించాలని వినతి

మట్టి రోడ్డుకు ఇరువైపులా వేపుగా పెరిగిన ముళ్ల కంపలు

కందుకూరు, ఏప్రిల్ 9: పులిమామిడి నుంచి మహేశ్వరం మండలం కొళ్లపడకల్ మీదుగా వెళ్లే రహదారి పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైంది. ఫారెస్టు అధికారులు అడ్డగించడంతో రోడ్డు మరమ్మతులకు మోక్షం లభించడం లేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. ఈ రోడ్డు రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్, కొత్తూరు, కొడిచర్ల, జహంగీర్‌పీర్ దర్గా గ్రామాలకు మండల పరిధిలోని కొత్తగూడ, జైత్వారం, పులిమామిడి మీదుగా ఈ రోడ్డు వెంట వెళ్లాలంటే కనీసం 10కిలోమీటర్ల దూరం తగ్గుతుందని ఆయా గ్రామాలు ప్రజలు తెలిపారు. షాద్‌నగర్ వెళ్లాలంటే చిప్పలపల్లి మీదుగా వెలితే 15కిలో మీటర్ల దూరం అవుతుంది. ఈ విషయాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు ఆలోచించి పులిమామిడి నుంచి కొళ్లపడకల్ మీదుగా రోడ్డు వసతిని ఏర్పాటు చేశారు. అట్టి రోడ్డుకు పూర్తి అధ్వానంగా తయారై గుంతలుగా ఏర్పడింది. అంతే కాకుండా రోడ్డుకు ఇరువైపులా ముళ్ల చెట్లు రోడ్డుకు అడ్డంగా వచ్చాయి. పులిమామిడి నుంచి కిలోమీటరు వరకు పీఆర్ రోడ్డు ఉండటంతో ఆ రోడ్డును మరమ్మతులు చేశారు. మధ్యలో కిలో మీటర్ల రోడ్డు ఫారెస్టు ఉండటంతో రోడ్డు మరమ్మతులకు ఫారెస్టు అధికారులు అడ్డుచెబుతూ రోడ్డు మరమ్మతులు చేయించడం లేదు. పైగా రోడ్డుకు అడ్డంగా కందకాలు తీశారు. దీంతో ప్రజలు ఎంతో అవస్థలు పడుతున్నారు. ఈ రోడ్డు వసతిని కల్పించడానికి ప్రజాప్రతినిధులు, అదికారులు చొరవతీసుకోవాలని కోరుతున్నారు.

10కిలో మీటర్ల దూరం తగ్గుతుంది..

పులిమామిడి నుంచి కొళ్ల పడకల్ మీదుగా షాద్‌నగర్ వెళ్లాలంటే 10కిలో మీటర్ల దూరం తగ్గుతుంది. ఈ మధ్యలో ఫారెస్టు ఉండటంతో ఫారెస్టు అధికారులు అడ్డ చెబుతున్నారు. రోడ్డుకు అడ్డంగా కందకాలు తీశారు. రోడ్డు వసతి ఉంటే ప్రజలకు ఎంతో ఉపయోగం పడుతుంది. అధికారులు చొరవ తీసుకొని పులిమామిడి, కళ్లపడకల్ రోడ్డుకు వసతిని కల్పించాలి.

– ఆనేగౌని సంధా దామోదర్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ

ఇన్‌చార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్తా..

ఈ విషయాన్ని రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తా. ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉన్న రోడ్డుకు ఫారెస్టు అధికారులు అడ్డ చెప్పడం సమంజసం కాదు. ఫారెస్టు అధికారులు అడ్డుకుంటున్న విషయాన్ని మంత్రి శ్రీధర్ బాబు చొరవ తీసుకొని రోడ్డును మరమ్మతులను అడ్డుకోకుండా కృషి చేయాలని కోరారు. ఈ రోడ్డు వసతి కల్పిస్తే దూరం తగ్గుతుంది.

– ప్రశాంతి పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు